## విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
అక్షర గెలుపు దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని
చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన
యువతి,యువకులు కావలెను,
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

9490817191

T/TG/2024/1836

# అక్షర గెలుపు

AKSHARAGELUPU DAILY దినపత్రిక

ఎడిటర్ : ధర్మగడ్డ వెంకటేష్ ప్రజ గెలుపే మా అక్షర గెలుపు లక్ష్యం Digital Daily

www.aksharagelupu.com సంపుటి : 1 సంచిక : 263 బుధవారం, ఏప్రిల్ 02 2025 పేజీలు - 8

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసిఆర్ చర్చ



**గజ్వెల్,ఏప్రిల్1:** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం

వివరాలు 2లో

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు



- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

2లో



## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

2లో

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



2లో

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ



2లో



## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

- బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి

**/న్యూఢిల్లీ,ఏప్రిల్ 01:** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్రం

వివరాలు 2లో



## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్1:** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్

వివరాలు 2లో

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



**/హైదరాబాద్,ఏప్రిల్1:** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూని వర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేక పోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హెూం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహెూం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు.

వివరాలు 2లో

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్1:** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులు న్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం

వివరాలు 2లో



## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

**/హైదరాబాద్,ఏప్రిల్1:** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు.

వివరాలు 2లో

## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వ చ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆ మె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎ లాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరు కున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్


(మొదటి పేజీ తరువాయి)

534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయిం చారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సా యంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసనలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

● మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్ ● ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

**నల్లగొండ,ఏప్రిల్1:** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్



చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్నారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠా త్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు- ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదంలభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటు న్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

● పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
● తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
● వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట, మార్చి31:** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

● మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
● రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
● ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
● కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం



**/హైదరాబాద్,ఏప్రిల్1:** అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్ల అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

**రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్,ఏప్రిల్1:** త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి.

అక్షర గెలుపు
AKSHARAGELUPU DAILY దినపత్రిక
బుధవారం, ఏప్రిల్ 02, 2025



# కాంగ్రెస్ ది ప్రజా సంక్షేమ ప్రభుత్వం



**నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం అద్భుతం దేశంలోనే సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందికాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం గత 10 సంవత్సరాలలో కెసిఆర్ దొడ్డు బియ్యం అందజేసిందిఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందిసిద్ధిపేట పట్టణ ంలో 10. 14. 43 వార్డులలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్**



**పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్ధిపేట జిల్లాసిద్ధిపేటబీ( అక్షర గెలుపు):** తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలకు నేటి నుంచి ప్రతి నెల సన్న బియ్యం అందజేస్తాం అని కాంగ్రెస్ ది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో 10. 14.34. 43 వార్డులలో రేషన్ కార్డు దారులకు డిసిఎస్వో తనుజ రెవెన్యూ అధికారులతో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ కార్డులో ఉన్న వ్యక్తులకు ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున బియ్యాన్ని అందజేస్తాము అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా ఉండేందుకే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహోసపేతమైన నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తాం అన్న ఆలోచన కూడా లేకుండా పోయింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తాము అని అన్నారు. అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు బొమ్మల యాదగిరి మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి కౌన్సిలర్ ఆలకుంట మహేందర్ ప్యాయ్యావుల ఎల్లం పూర్ణిమ బుచ్చిరెడ్డి కలిముద్దీన్ మార్క సతీష్ గౌడ్ గయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మజార్ మలిక్ సలీం చెంది శీను అరవింద్ రాకేష్ రాజిరెడ్డి సన్న రజిని తదితరులు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు..

# రైతులని పట్టించుకోని ప్రభుత్వం బీఆర్ఎస్ యూత్ లీడర్ నవీన్ రెడ్డి



**అక్షర గెలుపు తంగళ్ళపల్లి ఏప్రిల్ 1:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ ఆలోచనలతో వ్యవసాయం పండుగగా మారి రైతులు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. మండల కేంద్రంలోనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన నాయకులు,రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుంది. ఏప్రిల్ ఫస్ట్ కు ఇస్తాననీ ఇయ్యలేదు..రైతులను ఏప్రిల్ ఫూల్ చేయడానికే అని అర్థం అయి్యంది. కేవలం రూ.4 వేల కోట్లు రిలీజ్ చేసి 5 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని సీఎం నోటనే అన్నారు. రైతు భరోసా జిల్లా మొత్తనికి రూ.12 కోట్లు మంజూరు చేస్తే మా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క తంగళ్ళపల్లి మండలంలో 11950 మంది రైతులకు రూ.12.69 కోట్లను మంజూరు ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు.మేడిగడ్డకు చిన్న పర్రే పడితే బీఆర్ఎస్ ను బద్నాం చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు అని అన్నారు. రైతుల ఆకాంక్షలు,ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాస్తుందన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేయ కుండా ప్రజలను మోసం చేస్తున్నరాని మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చే వరకు విడిచి పెట్టే ప్రసక్తి లేదని పేర్కొన్న నాయకులు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పరికి పళ్ళ తిరుప తి,పవన్ రెడ్డి,థౌటి, శివా, ఉమశం కర్,థం బరవేణిశివా,బూర సాయి, వినయ్ పాల్గొన్నారు.

# 8న సిద్దిపేట లో నందిని సిధారెడ్డి కథా సంపుటి " బందారం కథలు "

**పుస్తకావిష్కరణ సభ .హాజరకానున్న ప్రముఖ సంపాదకులు కె. శ్రీనివాస్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ లు**



**సిద్దిపేట (అక్షర గెలుపు) :** సిద్దిపేట ప్రాఖ్యత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన కథా సంపుటి బందారం కథలు పుస్తకం ఆవిష్కరణ సభ ఈ నెల 8 న సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం కార్యక్రమ ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ప్రముఖ రచయిత పప్పుల రాజిరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, అధ్యక్షులు తోట అశోక్, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, కవి గంభీర్ రావుపేట యాదగిరి, మరసం ఉపాధ్య క్షులు అలాజ్ పూర్ శ్రీనివాస్, కవి మధుసూదన్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ప్రఖ్యాత రచయిత, కవి డాక్టర్ నందిని సిధారెడ్డి కవిగా సాహిత్య ప్రపంచం లో తనదైన చెరగని ముద్ర వేశాడని అన్నారు.. ఆయన స్వగ్రామమైన బందారంలో తన జీవిత అనుభవ సారాన్ని కథలు గా రూపొందించి " బందారం కథలు " పేరిట విలువరించారని తెలిపారు.. ఆ కథా సంపుటి ఆవిష్కరణ సభ సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఈనెల 8 న మంగళవారం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు కె. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ప్రముఖ గాయకుడు, కవి, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా హాజరావుతారని తెలిపారు. రచయిత వి. శంకర్ పుస్తక పరిచయం చేస్తారని తెలిపారు.సభలో ప్రముఖ రచం యితలు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్దెంకి యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సాయంత్రం 4:30 కి ఈ సాహిత్య సభ ప్రారంభం అవుతుందని కవులు, రచయిత లు, సాహిత్య కారులు, గాయకులు, కళాకారులు సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు..

# కేవీ స్కూల్ కి బస్ ప్రారంభించిన సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు



**అక్షర గెలుపు తంగళ్ళపల్లి ఏప్రిల్ 1:** సిరిసిల్ల పట్టణంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయ పాఠశాల(కేవీ స్కూల్)ని తంగళ్ళపల్లి మండలం లోని పద్మనగర్ లో గల సొంత భవనంలోకి మార్చాగ విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు మంగళవారం రోజున సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి బస్ ని సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు కొబ్బరికాయ కొట్టి బస్ ని ప్రారంబించారు. సుమారు 180 మంది విద్యార్థులు సిరిసిల్ల పట్టణం నుండి విద్యాబ్యాసం కోసం కేవీ స్కూల్ కి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆర్.టి.సి ని లాభాల్లోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థుల కోసం మరో బస్ ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రోజు ఈ బస్ ఉదయం 7:30 నిమిషాలకి కొత్త బస్ స్టాండ్ నుండి ప్రారంభం అయ్యి పాత బస్టాండ్,గాంధీ చౌక్,పోలీస్ స్టేషన్ వద్ద విద్యార్థులను ఎక్కించుకొని వెళ్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు డిపో మేనేజర్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ వైజర్ వర్జిలాల్, కంట్రోలర్ రామ్ రెడ్డి, కార్గో డి.ఎం. ఈ శేఖర్ రావు, ఆర్. టి. సి సిబ్బంది మరియు విద్యార్థుల తల్లి దండ్రులు పెద్ది నవీన్ కుమార్,బండరాజు, కొండికొప్పుల రవి , తడుకల సురేష్,శ్రీనివాస్,ప్రవీణ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకోం

**తెలంగాణ స్టేట్ అంబేద్కర్ యువజన సంఘం నేతలు**




**సిద్దిపేట జిల్లా:( అక్షర గెలుపు) :** 16 సంవత్సరాల క్రితం నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అవిలయ్య ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట నుండి ముంద్రాయి మీదుగా ఎల్కతుర్తి వరకు కొనసాగుతున్న హైవే రోడ్డు విస్తరణ,నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా తొలగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఐదు గ్రామాలకు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా అక్కడ ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని ఇందుకు స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో, గ్రామ నాయకులు మరియు మండల టిఆర్ఎస్ నాయకులు బాధ్యతగా వ్యవహరించి అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో సర్కిల్ ఏర్పాటు చేసి మండలానికి ఆదర్శంగా నిలిచి, శూద్ర కులాలైన ఖమ్మ, రెడ్డి, వెలమ, కులాలకు అంబేద్కర్ చేసిన సేవలకు రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ విగ్రహాన్ని తొలగించాలని కొంతమంది స్థానిక నాయకులు ప్రయత్నిస్తు న్నారని వారు కుటిల ప్రయత్నాలు మానుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాయుద్ధనౌకగద్దర్ అభిమాన సంగం రాష్ట్ర అధ్యక్షులు సి.యల్. యాదగిరి మాట్లాడుతూ ఒకవేళ అంబేద్కర్ విగ్రహం తొలగిస్తే కులాలు, మతాలు, రాజకీయాల కతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని, ఇందుకు ఉదాహరణ ట్యాంక్ బండ్ మరియు ఇతర చోట్ల విగ్రహాన్ని మార్చడం ఆపేసిన విషయం మరవద్దని హెచ్చరించారు. ఈ విగ్రహ రక్షణ నియోజకవర్గానికి, మండలానికి, చెందిన ప్రజాప్రతినిధులదేనని, తెలిపారు, ఒకవేళ జాతీయ రహదారి విస్తరణ పేరుతో విగ్రహాన్ని మారిస్తే అందుకు స్థానిక రాజకీయ, నాయకులు, మూల్యం, చెల్లించాల్సి ఉంటుందని, హెచ్చరించారు, ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి మరియన్న, జిల్లా కోఆర్డినేటర్ కల్లాటి సంజీవ్, న్యాయవాది ఎ.బాపు రావు, నాయకులు గంటమల్లేష్, బాల్ రాజు, యాదగిరి, కోడూరు రాం బాబు, కె.రాజు, కనకయ్య, దేవులపల్లి బాల్ రాజు, న్యాయవాదిబాల్‌రాజు,మహేష్,మల్లిగారిప్రసాద్, రాజేష్‌పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం'కీలకం



**ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకంఅవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలికొత్తగూడెంశాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుసన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01.** కొత్తగూడెం చుంచుపల్లి సుజాతనగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటు న్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమా లకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించా లని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్య నారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలా ద్రి, యాకుబ్,యాసిన్,వేణు,రామారావుపాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన చిన్నకోడూరు తహసిల్దార్

**సంక్షేమం మా లక్ష్యం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాంప్రతిపక్షాల కుట్రలు నమ్మద్దుసన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అజ్జు యాదవ్**




**సిద్దిపేట జిల్లా ,చిన్నకోడూరు(అక్షర గెలుపు):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చిన్నకోడూరు తహసిల్దార్ హరికిరణ్ కుమార్ రేషన్ దుకాణం నందు గ్రామ ప్రజలకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మాట్లాడుతూ దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని,ప్రజా ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజల సంక్షేమం అని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే పథకాన్ని ముఖ్యమంత్రి ఉగాది సందర్భంగా హుజూర్నగర్ వేదికగా ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రతితం ఉచితంగా సన్నబియ్యం అందించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, అనంతసాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెట్ల అజయ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దొంతరబోయిన సంపత్,రేషన్ డీలర్ భూంపల్లి సత్తయ్య,మాజీ ఎంపీటీసీ గంగ సరిత పర్శరాములు, మాజీ సర్పంచ్ చామకూర విజయ లింగం, వివిధ పార్టీల నాయకులు పిన్నింటి చందు,తాళ్లపల్లి రాజేష్ గౌడ్,మెట్ల వేణు,చెరుకు కొమురయ్య లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ లో మెరిసిన మన కుమ్మరి ముద్దుబిడ్డ లక్ష్మీ సాహితి



వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగేపు వెంకటేశ్వర్లు కవిత దంపతుల కూతురు లక్ష్మీ సాహితీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01** వైరా చిన్నప్పటినుండి పట్టుదలతో చదివి ఐఏఎస్ లక్ష్యంగా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా హైదరాబాదులో ఉంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వారి యొక్క గైడెన్స్ తో గురువుల సహకారంతో రోజు 12 గంటలు చదివి తెలంగాణ గ్రూప్ వన్ ఎగ్జామ్ లో రాష్ట్రస్థాయిలో 12 9 ర్యాంకు సాధించి మల్టీజోన్ వన్ లో 69 వ ర్యాంకుతో అత్యున్నత ప్రతిభ కనబరిచింది ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మరి సంఘం తరఫున పాల్వంచ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీ బాడిష శంకర్రావు ప్రధాన కార్యదర్శి కానుగుల సుదర్శన్ మరియు జిల్లా నాయకులు శ్రీనివాస్ డిఈ మరియు నాగేశ్వరరావు జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు మొదలగు జిల్లా కమిటీ వారు వారి ఇంటికి వెళ్లి వైరాలో వారి యొక్క తల్లిదండ్రులను లక్ష్మీసాయితిని సన్మానించి ఇలాగే మన కుమ్మరి కులములో ప్రతి అమ్మాయి బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మన కులానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ సమయంలో అమ్మాయి తాను కూడా పట్టుదలతో చదివి ఐఏఎస్ అవుతానని శపథం చేయడం వారి తల్లిదండ్రులు అమ్మాయి సాధించిన విజయానికి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున మన కుమ్మర సంఘం అమ్మాయి తల్లిదండ్రులు మరియు అమ్మాయిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేస్తూ నీ జీవితంలో ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించడం జరిగింది

# ప్రజా పాలన ప్రభుత్వం లో అక్రమ అరెస్టు లా!

**సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడితే ఊరుకునేది లేదువిద్యార్థులపై పోలీసుల దాడులు, నిర్బంధాలను ఖండించాలిఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01.** జూలూరుపాడు రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేస్తే చూస్తూ ఊరుకోబోమని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి విధానాన్ని నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా తెల్లవారుజ ాముున విద్యార్థి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు పవన్ కుమార్ మాట్లాడుతూ.సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం కాకుండా భూములను కాపాడుకోవాలని భూములను అమ్మకానికి పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ఇక పై అక్రమ అరెస్టులు ఉండబోవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు స్వేచ్ఛ కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారని ఇప్పుడు మాట తప్పి ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థి, యువజన నాయకులను ప్రశ్నించే గొంతులను పోలీసుల అరెస్టులతో అణిచివేయాలని చూస్తే భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత పథకాల కోసం సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకారాల భూములను వేలం వేయాలని చూస్తే సహించే లేదని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ పార్లమెంట్ లో బిల్లు పెట్టి పాస్ చేసిన ఏకైక సెంట్రల్ యూనివర్సిటీ గ్రీన్ హౌస్ ఆఫ్ గా పిలుస్తారని ఈభూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని అప్పటి భారత ప్రభుత్వం సూచించిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ భూములను తాకట్టు పెట్టాలని చూస్తుందని ఈ విధానాలను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యునివర్సిటీ భూములను పరిరక్షణ కోసం అమ్మకానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థి,విద్యార్థినిలపై విచక్షణ రహితంగా దాడులు నిర్బంధాలను ఖండించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శ్రీరామ్, కృష్ణ, అనిల్, గణేష్, ప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ

# దేశంలోనే ప్రథమం మంత్రి పొన్నం ప్రభాకర్





**అక్షర గెలుపు రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గార్లతో కలిసి ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారారాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు

# సింగరేణి కార్మికుల

# సొంతింటి కల నెరవేర్చండి.



**వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి.సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఎండి బలరాంతో భేటీ ఐన, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు ) ఏప్రిల్ 01.** కొత్తగూడెం సింగరేణి సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయి ంచి గృహవసతి కల్పించాలని కొత్తగూ డెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం సిఏండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదన లను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నా యని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఏఐటీయూసీ తో జరిగిన ఒప్పందాన్ని సిఏండి కి గుర్తు చేశావ ంన్నారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిధిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించ ాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామ న్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఏండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఏండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కె. రాజ్ కుమార్, కేంద్ర కమిటీ నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, గనిగల వీరస్వామి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు వున్నారు.

# హెచ్ సి యు భూముల్ని స్వాధీనం ఆపాలి.

# విద్యార్థులపై నిర్బంధం దుర్మార్గ చర్య.

**అది ఒక విద్యాలయమే కాదు భావి భారత పౌరుల ప్రయోగశాలగౌని నాగేశ్వరరావుసీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01.** దశబ్దాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉండి, అనేక రకాల వృక్షాలకు, జంతువులకు, పర్యావరణానికి నిలయంగా వున్న సెంట్రల్ యూనివర్సిటీ కంచ భూముల్ని 400 ఎకరాల్ని అమ్మడం కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దౌర్జన్య పూరిత విధానం అన్యాయమైనది, పండుగ సెలవుల్లో, రాత్రుల్లో పెద్ద ఎత్తున చెట్లను ద్వంసం చేసే పద్ధతి కుట్ర పూరితమైనది.పైగా యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు నిరసన తెలుపుతుంటే వారిని దౌర్జన్యంగా ఈడ్చి పడేసి, వారిపై లాఠీచార్జ్ చేయడం, అరెస్టులు చేయడం, వారిపై అక్రమ కేసులు బనాయించడం ప్రభుత్వ, పోలీస్ల నిరంకుశత్వానికి నిదర్శనం.హైదరాబాద్ ఊపిరికే ఊపిరి అయినటువంటి సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలి. 5000 మంది విద్యార్థుల ప్రయోగశాలను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు.ఆడ కోర్టులో గెలిచి ఈడ బేరం పెట్టడం లో అంతర్యం ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.1) తక్షణమే స్వాధీనం చేసుకొనే చర్యను, పచ్చని చెట్లను ధ్వంసం చేయడం ఆపివేయాలి.2) అక్రమ అరెస్టులు ఆపాలి. కేసులు ఉపసంహారించాలి. 3) యూనివర్సిటీ భూముల్ని, పర్యావరణ భూముల్ని యూనివర్సిటీ పరిధిలోనే ఉంచాలి.4) యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్, విద్యార్థులతో ఈ విషయం పైన చర్చలు జరపాలి5) రాష్ట్ర విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి యీ సమస్యకు ప్రత్యామ్నాయము చూడాలి. 6) హైదరాబాద్ పర్యావరణ సమతుల్యత రక్షించడానికి ప్రభుత్వం, పౌర సంఘాలు, రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలి. 7) సెంట్రల్ యూనివర్సిటీ పేరు మీదనే ఆ బూముల్ని రిజిస్ట్రేషన్ చేయాలి. ఇది రాజకీయ కుట్రలకు అవకాశంగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. గత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ఆదాయం కోసమని భూముల్ని తెగనమ్మారు. కంపెనీలకు అప్పగించారు.రైళ్లు రోడ్స్, కీలక వనరులనన్నింటిని అమ్మి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించారు. పాలకులందరిది ఒకే పాలసీ, ఒక్కటే దారి. ప్రతిపక్షంలో వున్నప్పుడు గోల చేస్తారు. అధికారంలో వున్నప్పుడు ఇదే పాలసీని ఇందా తీవ్రంగా అనుసరిస్తారు.విద్యార్థులు, పౌర సమాజం విద్యార్థి సంఘాలు ఐక్యంగా కదిలి ప్రభుత్వ చర్యపై బలమైన పోరాటం చేయాలని కోరుతున్నాం. గౌని నాగేశ్వరరావు సహాయ కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.

# 6 గ్యారెంటీ ల ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కొత్తగూడెం వన్

# టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి నమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01.** కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని తెలియజేసిన మాజీ మంత్రి వనమా420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని తెలిపిన మాజీ మంత్రి వనమాహెచ్ సి యు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించిన మాజీ మంత్రి వనమా హెచ్ సి యు యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులను, మహిళా విద్యార్థులని చూడకుండా బట్టలు చిరిగేలా కొట్టిన పోలీసుల వైఖరిని ఖండించిన మాజీ మంత్రి వనమాలిమాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలిపిన మాజీ మంత్రి వనమాలితెలంగాణలో ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్నారని అని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుయ్యబట్టిన మాజీ మంత్రి వనమాకాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, వన్ టౌన్ కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వనమాలితెలంగాణలో ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్నారని అని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుయ్యబట్టిన మాజీ మంత్రి వనమాకాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బత్తుల మధు చంద్ బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు), నాగబాబు, రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను,

# విజయవాడ,నెల్లూరు,గూడూరు ప్రయాణికులకు రైల్వే అలర్ట్

**విజయవాడ :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ, నెల్లూరు, గూడూరు స్టేషన్ల గుండా రాకపో కలు సాగించే ప్రయా ణికులకు అధి కారులు తాజాగా ఓ అలర్ట్ ఇచ్చారు. ఈ మూడు స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగించే మూడు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. వీటిని ఏయే తేదీల్లో రద్దు చేశారన్న వివరా లను కూడా వెల్లడించారు. కాబట్టి ఆయా స్టేషన్లలో ఈ రైళ్లను ఎక్కాలనుకునే వారు తమ ప్రయాణాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ విజయవాడ-గూడూరు మధ్య రాకపోకలు సాగించే 67225 నంబర్ రైలును రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అలాగే గూడూరు నుంచి విజయవాడకు వెళ్లే 67226 నంబర్ రైలును ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ రద్దు చేశారు. అలాగే నెల్లూరు నుంచి విజయ వాడకు ఈ నెల 8వ తేదీన ప్రయాణించే 17259 నంబర్ రైలును కూడా రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.విజయవాడ డివిజన్ పరిధిలోని గూడూరు-ఒంగోలు సెక్షన్ లో ఉన్న టంగుటూరు స్టేషన్ వద్ద నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ మూడు రైళ్ల రాకపోకల్ని తాత్కాలికంగా రద్దు చేశారు. ఇందులో పేర్కొన్న తేదీల తర్వాత ఆయా రైళ్లు తిరిగి యథావిధిగా రాకపోకలు సాగించబోతున్నాయి.

# ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం



పండగ రోజు బిడ్డలని చూసుకోవడానికి వచ్చిన తల్లిదండ్రుల కంట నీరు జైల్లో మూలాఖత్ కన్నా అద్మానంగా ఇక్కడ పరిస్థితి నాలుగు గంటలు ఎండలోనే తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ టీచర్లు మాత్రం ఉగాది సంబరాలు బాగానే జరుపుకున్నారు మీడియాపై దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి మా కళ్ళ ముందే మూడున్నరకి భోజనం పెడుతున్నారు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతుంది




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01.** పాల్వంచ కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది. ఉగాది పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడంతో వారికి ఉగాది పండగ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్న టీచర్లు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన. హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం లోపడే ఉంచుతున్నారు మరి అక్కడ ఏం జరుగుతుందో తెలియాల్సిన అవసరం తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఉన్నది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపి స్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయి

# జర్మన్ యువతిపై హైదరాబాద్ లో దారుణం.. అసలేం జరిగింది



**శంషాబాద్:**సోమవారం రాత్రి శంషాబాద్ విమానా( శయానికి వెళ్తుండగా.. 25 ఏళ్ల జర్మన్ యువతిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన తాజాగా తెరపైకి వచ్చింది! ఈ ఘటన రాచకొండ పోలీస్ కమీషనరేట్ లోని పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లిలో జరిగింది. ఈ సమయంలో పోలీసులు ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అవును... హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. తన స్నేహితుడిని కలిసేందుకు జర్మనీ నుంచి హైదరాబాద్ వచ్చి, తిరిగి విమానాశ్రయానికి వెళ్తున్న యువతిపై కారు డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు! అనంతరం ఆమె 100కు డయల్ చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. వివరాల్లోకి వెళ్తే... హైదరాబాద్ కు చెందిన యువకుడు ఒకరు జర్మనీలో చదువుకున్నాడు. ఈ సమయంలో అతడిని కలిసేందుకు వారం రోజుల క్రితం జర్మనీకి చెందిన యువతి హైదరాబాద్ కు వచ్చింది. ఈ క్రమంలో సోమవారం స్నేహితులను పలు ప్రాంతాలు సందర్శించి, సరదాగా గడిపి.. ఒక్కొక్కరినీ వారి వారి గమ్యస్థానాల వద్ద డ్రాప్ చేసింది. అనంతరం.. ఎయిర్ పోర్టుకు వెళ్తుండగా.. కారు డ్రైవర్ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు! అనంతరం ఆమెను మామిడిపల్లి వద్దే కారు దింపి అక్కడ నుంచి పారిపోయాడు. ఈ సమయంలో బాధిత యువతి 100 కు డయల్ చేయడం ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చింది. దీంతో... వెంటనే స్పందించిన పోలీసులు రంగంలోకి దిగారు. ఈ సమయంలో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే బాధిత యువతి చెప్పిన ఆధారాల ప్రకారం ఓ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు. మరోపక్క వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను ఆస్పత్రికి తరలించారు!

# డేంజరస్..ఈ జంతువు విషానికి విరుగుడే లేదు



**హైదరాబాద్ :**ప్రపంచంలో అనేక రకాల జంతువులు ఉన్నాయి. కొన్ని నడుస్తాయి, కొన్ని పరిగె డతా యి, కొన్ని భూమి మీద పాకుతాయి..మరికొన్ని నీటిలో కనిపిస్తాయి. అదేవిధంగా, కొన్ని జంతువులు విషపూరితమైనవి, మరికొన్ని కాస్త తక్కువ విషపూరితమైనవి. వీటిలో పాముల జాతి అత్యంత విషపూరితమైనదిగా చెబుతు ంటారు. ప్రత్యేకించి కింగ్ కోబ్రాను అత్యంత ప్రమాదకరమైన పాముగా భావిస్తారు. కింగ్ కోబ్రా ఎవరినైనా కాటు వేస్తే, అరగంటలో యాంటీ వీనమ్ ఇవ్వకపోతే వారి మరణం ఖాయం. కానీ ప్రపంచంలో కింగ్ కోబ్రా కంటే కూడా విషపూరితమైన ఒక జంతువు ఉంది. దాని విషం ఒక చుక్క శరీరంలోకి వెళ్ళినా నిమిషాల్లోనే మరణం తప్పదు. దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అత్యంత విషపూరితమైన జీవి ఏది?ప్రపంచంలో అత్యంత విషపూరితమైన జంతువు పాము కాదు, ఒక నత్త. వినడానికి ఆశ్చర్యంగా ఉంది కదూ. అవును, మీరు చదువుతున్నది నిజమే. సముద్రంలో నివసించే ఈ జీవి పేరు జియోగ్రఫీ కోన్ స్నెయిల్, అంటే కోనస్ జియోగ్రాఫస్. దీనినే ప్రపంచంలో అత్యంత విషపూరితమైన జంతువుగా పిలుస్తారు. ఒక పెద్ద తేలు తన ఆహారాన్ని చంపడానికి ఎంత విషాన్ని ఉపయోగిస్తుందో, దానిలో పదో వంతు విషంతోనే కోనస్ జియోగ్రాఫస్ తన ఆహారాన్ని చంపేస్తుందని చెబుతారు. ఈ సముద్ర జీవి ఇండో-పసిఫిక్ మహాసముద్రంలోని రాళ్ల మీద కనిపిస్తుంది. నివేదికల ప్రకారం, ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది. సముద్రంలో చాలా లోతులో జీవిస్తుంది. దీనికి విరుగుడు ఇప్పటి వరకు లేదుకోనస్ జియోగ్రాఫస్ ఇప్పటివరకు తన విషంతో 30 మందికి పైగా ప్రాణాలు తీసింది. వాస్తవానికి వీరందరూ సముద్రంలో చాలా లోతుకు వెళ్లిన 30 మంది డైవర్లు, ఇది నివసించే ప్రదేశానికి వారు వెళ్లారు. అందుకే దాని విష ప్రభావానికి గురై మరణించారు. ఇది ఎంత విషపూరితమైన, ప్రమాదకరమైన జీవి అంటే, వైద్యులు, శాస్త్రవేత్తలు ఇప్పటివరకు దాని విషానికి విరుగుడు కనుగొనలేకపోయారు. ఒకసారి పొరపాటున ఎవరైనా ఈ విషంతో సంబంధంలోకి వస్తే, వారి ప్రాణాలు కాపాడుకోవడం అసాధ్యం. నిమిషాల్లో వారి మరణం ఖాయం.

# విద్యార్థి నాయకులను ముందస్తు పేరుతో అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండించండి

## పి డి ఎస్ యు....?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అక్షరగెలుపు) ఏప్రిల్ 01.** ఇల్లందు కారణాలు చెప్పకుండా విద్యార్థి సంఘాల కార్యక్రమాలు లేనప్పటికీ ముందస్తు అరెస్టు పేరుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ తోపాటు వివిధ విద్యార్థి సంఘ నాయకులను తెల్లవారుజామున హుటాహుటిన నాయకుల ఇళ్లల్లో కార్యాలయాల్లో దగ్గరికి వెళ్లి అదుపులోకి తీసుకొని ప్రివెంట్ అరెస్టు చూపియడం హేయమైన చర్య ఇలాంటి చర్యలను విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరుతున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కె సింధు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన నెలకొన్నదని ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గారంటీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని నీటి మీది రాతలుగా చేసి, ఏడవ గ్యారంటీగా రాష్ట్రంలో నిర్బంధాన్ని అమలు చేస్తుంది. నియంత, రాచరిక పాలన అని గత ప్రభుత్వని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ పాలనని కొనసాగిస్తుంది. రాష్ట్రంలో విద్యారంగానికి



నేటికీ మంత్రికి కేటాయించలేకపోయింది. వేలకోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా ఉన్నప్పటికీ వాటిని సందర్శించిన నాథుడే లేరు. విద్యారంగ సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమాల పట్ల ఆంక్షలు విధిస్తూ వైస్ ఛాన్సలర్ జారీ చేసిన సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసిన, ఆందోళనలు చేసిన పట్టించుకోకపోవడం, ముఖ్యంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూములను బడ కార్పొరేట్ కంపెనీలకు లీజుకి ఇచ్చేందుకు పూనుకోవడం, భూములు లీజు వ్యతిరేకించిన యూనివర్సిటీ విద్యార్థులను నిర్బంధించడం, ఆందోళన చేసిన విద్యార్థులపై దాడులు చేయటం లాంటి చర్యలకు పూనుకుంటూ అప్రజాస్వామిక పాలనను కొనసాగిస్తున్నారు. ప్రశ్నించే విద్యార్థి విద్యార్థి సంఘాల గొంతులను నొక్కిందుకే విద్యాలయాల్లో ఉద్యమాల పట్ల అంచనా విధించడం విద్యారంగాన్ని ధ్వంసం చేసేందుకు విద్యాసంస్థల భూములను లీజులకు ఇవ్వడం కోరుకుంటున్నారు వీటిని వ్యతిరేకిస్తున్న ప్రయత్నిస్తున్న విద్యార్థి సంఘ నాయకులను ఇబ్బందులకు గురి చేసేందుకే కార్యక్రమాలు లేనప్పటికీ కారణం కూడా చెప్పకుండా విద్యార్థి సంఘ నాయకులను ముందస్తు పేరుతో నిర్బంధిస్తున్నారు ఇలాంటి చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) గా కోరుతున్నట్లు, విద్యారంగ పరిరక్షణకై ఉద్యమించాలని వారు తెలిపారు. కె సింధు జిల్లా అధ్యక్షురాలు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం

# కొడాలి నాని ఆరోగ్య పరిస్థితిపై కీలక సమాచారం

**ముంబై :**తీవ్ర అనారోగ్యంతో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నానీని కుటుంబ సభ్యులు ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఆయన అనారోగ్యంతో ఐదు రోజుల క్రితం హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. ఈ సమయంలో మెరుగైన వైద్య చికిత్స కోసం ఆయనను ముంబైకి తరలించారు. ఈ సమయంలో ఆయన ఆరోగ్యంపై కీలక సమాచారం తెరపైకి వచ్చింది. అవును... గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్న కొడాలి నానికి ఏఐజీ ఆస్పత్రి వైద్యులు ట్రీట్ మెంట్ చేయగా.. ఆయనకు గుండెలోనూ సమస్య ఉన్నట్లు తేల్చారనే నివేదికలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ మూసుకుపోయాయని.. వాటికి స్టంట్స్ వేయగడం కానీ, హార్ట్ సర్జరీ చేయడం కానీ చేయాల్సి ఉందని అన్నారు!ఈ సమయంలో ముంబైలోని ఆస్పత్రికి సోమవారం కుటుంబ



సభ్యులు, వైద్యుల పర్యవేక్షణలో తరలించారు. ప్రస్తుతం ఆయన ముంబైలో చికిత్స పొందుతున్నారు. నివేదికల ప్రకారం.. ఆయనకు ఇప్పటికే శస్త్ర చికిత్స జరిగిందని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు నిర్ధారించారని.. మరికొన్ని రోజులు అక్కడే ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇటీవల కొడాలి నాని టీమ్ ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా... కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారని... ఆయన క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా... ఆయన ఆరోగ్యం గురించి మీడియాలో వస్తున్న వదంతులను నమ్మకండని తెలిపారు. అయితే.. ఇంతలోనే ఆయనను మెరుగైన చికిత్స కోసమని ముంబైకి తరలించాల్సి రావడంతో అభిమానుల్లోనూ, కార్యకర్తల్లోనూ ఆందోళన నెలకొందని అంటున్నారు. అయితే... తాజా నివేదికల ప్రకారం ఆయనకు హార్ట్ ఆపరేషన్ జరిగిందని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని అంటున్నారు.

కాగా... వైసీపీలో ఫైర్ బ్రాండ్ గా పేరున్న కొడాలి నాని.. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఇక 2004 నుంచి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ, వైసీపీ తరుపున వరుసగా నాలుగు సా ర్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే.. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు.

# కోటీశ్వరుడి 140 కి.మీ.ల పాదయాత్ర కథ

**గుజరాత్ :**భారతదేశంలో అత్యంత సంపన్నమైన కుటుంబాల్లో ఒకటి అంబానీ ఫ్యామిలీ. వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. అయితే ఈసారి ఆయన ఒక అనూహ్యమైన విషయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఎండకన్నెరుగని జీవితాన్ని గడిపే అనంత్ అంబానీ ఇప్పుడు ఏకంగా 140 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తున్నారు. గుజరాత్లోని జామ్ నగర్ నుంచి ప్రఖ్యాత కృష్ణ క్షేత్రం ద్వారకకు ఆయన కాలినడకన ప్రయాణిస్తున్నారు. ఈ పాదయాత్రకు సంబం ధించిన విషయాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఒకవైపు ఆయన చేస్తున్న ఈ సాహసానికి అందరూ ఆశ్చర్యపోతుంటే.. మరోవైపు ఎందుకు ఆయన ఇంత కష్టమైన ప్రయాణాన్ని ఎంచుకు న్నారనే ప్రశ్న అందరి మనస్సుల్లో మెదులుతోంది. అనంత్ అంబానీ పాదయాత్ర సాఫీగా సాగేందుకు ప్రభుత్వం కూడా తగిన ఏర్పాట్లు చేసింది. జనాలు రద్దీగా ఉండే సమయాల్లో ఆయన నడవడం లేదు. కేవలం రాత్రి 11 గంటల తర్వాత నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఆయన పాదయాత్ర చేస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ఆయన వ్యక్తిగత భద్రతను కాపాడటం.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అనంత్ అంబానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన యాత్రను కొనసాగిస్తున్నారు. -ఎందుకీ పాదయాత్ర? అసలు కారణం ఇదే!అయితే అనంత్ అంబానీ ఈ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారనే విషయంపై చాలా మందికి స్పష్టత లేదు. కానీ ఇప్పుడు దీనికి సంబంధించిన అసలు కారణం బయటకొచ్చింది. ఈ నెల 10న అనంత్ అంబానీ తన 30వ పుట్టినరోజును జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన ద్వారక చేరుకుని అక్కడి కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన జామ్ నగర్ నుంచి ద్వారక వరకు 140 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన చేరుకునే ప్రయత్నం చేస్తున్నారు. -అనంత్ అంబానీ గురించి కొన్ని విశేషాలు..అనంత్ అంబానీ గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆయన ముఖేష్ అంబానీ కుమారుడు. ప్రస్తుతం జియోతో సహా రిలయెన్స్కు చెందిన పలు కంపెనీల్లో డైరెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ఆయన దేశంలోనే అత్యంత ఖరీదైన వివాహం ద్వారా సెన్సేషన్ అయ్యారు. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీని తన ప్రైవేట్ జూ 'వంతార'కు ఆహ్వానించి ఆయనతో ఒక రోజంతా గడిపారు. ఇప్పుడు తన పాదయాత్రతో మరోసారి వార్తల్లో నిలిచారు. -ద్వారకలో పుట్టినరోజు వేడుకలు..అనంత్ అంబానీకి జడ్ ప్లస్



కేటగిరీ భద్రత ఉంది. ఇంత భద్రత ఉన్న వ్యక్తులు సాధారణంగా రాజకీయ పాదయాత్రలు చేస్తుంటారు. కానీ అనంత్ అంబానీ రాజకీయ నాయకుడు కాదు. ఆయన చేస్తున్నది ఒక ఆధ్యాత్మిక పాదయాత్ర. తన 30వ పుట్టినరోజు నాటికి ద్వారక చేరుకోవాలనే సంకల్పంతో ఆయన ఈ యాత్రను ప్రారంభించారు. ఏప్రిల్ 10న ఆయన పుట్టినరోజు కావ డంతో ఆ రోజు ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. -రాత్రిపూట మాత్రమే యాత్ర.. ఎందుకంటే?మార్చి 27న అనంత్ అంబానీ తన పాదయాత్రను ప్రారంభించారు. జామ్ నగర్ నుంచి ద్వారకకు ఉన్న 140 కిలోమీటర్ల దూరాన్ని ఆయన రోజుకు 15 నుంచి 20 కిలోమీటర్ల మేర నడుస్తున్నారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తి రోడ్డుపైకి వచ్చి యాత్ర చేస్తే ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఆయన రాత్రి సమయంలో మాత్రమే యాత్ర చేస్తున్నారు. తెల్లవారుజామున తన యాత్రను ముగించి పగటిపూట విశ్రాంతి తీసుకుంటున్నారు. -మందీమార్బలం.. భద్రతా సిబ్బందితో కలిసి..అనంత్ అంబానీ వెంట దాదాపు 100 మంది సిబ్బంది ఈ యాత్రలో పాల్గొంటున్నారు. వారిలో కొందరు ఆయనకు కావాల్సిన ఏర్పాట్లు చూసుకుంటుంటే.. మరికొందరు వాహనాల్లో ఆయన్ను అనుసరిస్తున్నారు. ఇంకొందరు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది. దారి పొడవునా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీరంతా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. -భార్య కూడా ద్వారకకు..ఏప్రిల్ 8 నాటికి అనంత్ అంబానీ భార్య రాధికా మర్చంట్ కూడా ద్వారక చేరుకుంటారు. ఆ తర్వాత ఒకట్రెండు రోజుల్లో అనంత్ అంబానీ కూడా పాదయాత్ర ద్వారా అక్కడికి చేరుకుంటారు. ఏప్రిల్ 10న అనంత్ అంబానీ పుట్టినరోజు సందర్భంగా ఇద్దరూ కలిసి ద్వారకలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అధిక బరువు సమస్య, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ అనంత్ అంబానీ ప్రతిరోజూ 10 నుంచి 15 కిలోమీటర్లు నడుస్తుండటం నిజంగా ఆశ్చర్యకరమని నెటిజన్లు అంటున్నారు. ఆయన సంకల్ప శక్తికి అందరూ హ్యాట్సాఫ్ చెబుతున్నారు. మొత్తానికి అనంత్ అంబానీ తన 30వ పుట్టినరోజును ద్వారకలో జరుపుకోవాలనే తపనతో చేస్తున్న ఈ పాదయాత్ర ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక ఆసక్తికరమైన అంశంగా మారింది.

# ప్రభుత్వ ఉద్యోగం రాలేదని



**కరీంనగర్:** కథలాపూర్ మండల కేంద్రంలో విషాద ఘటన చోటు చేసుకుంది. సోమవారం ఉదయం ఆకుల శృతి(27) సోమవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శృతి ఎంకాం పూర్తి చేసింది. పోటీ పరీక్షల కోసం ప్రిపేరవుతోంది. ఇటీవలే గ్రూప్1, 2 పరీక్ష రాసినా మంచి ర్యాంక్ రాలేదు. మరోవైపు, శృతి తండ్రి అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. శృతి కూడా ఏడాది కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. చికిత్స చేయించుకుందామంటే ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంతో తీవ్ర మనస్తాపానికి గురైన శృతి ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. శృతి తల్లి రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నాగర్కర్నూల్ జిల్లాలో మహిళపై గ్యాంగ్రేప్..నాగర్కర్నూల్ జిల్లాలో దైవదర్శనానికి వచ్చిన భక్తురాలిని మూడు గంటలపాటు హింసించి.. సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనకు సంబంధించిన వివరాలను మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ వెల్లడించారు.

# అన్న దాత సుఖీభవ లబ్దిదారులను తేల్చేసారా

**హైదరాబాద్ :**రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో భారీ హామీలను ఇచ్చింది. అందులో భాగంగా రైతులను ఆదుకునేందుకు వైసీపీ తెచ్చిన రైతు భరోసాని మించి సాయం ఇస్తామని ప్రకటించింది. ఏకంగా ఇరవై వల రూపాయల ఆర్థిక సాయం ఏడాదికి ప్రతీ రైతుకూ అందుతుందని కూడా పేర్కొంది.అయితే 2024 జూన్ 12న అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం తొలి ఏడాది మాత్రం రైతుల ఖాతాలో ఒక్క రూపాయి కూడా నిధులను జమ చేయలేదు. దానికి సంబంధించిన విధి విధానాలను రూపొం దిస్తున్నామని చెబుతూ వచ్చారు. అయితే అనేక చర్చల తరు వాత కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ పథకం నిధులతో కలిపే తాము కూడా ఈ సాయం ఇస్తామని వెల్లడించారు.అలా కనుక చూస్తే కేంద్రం ఏడాదికి ఆరు వేల రూపాయలు ఒక్కో రైతుకూ సాయం అందిస్తోంది. అది కూడా మూడు విడతలుగా ఒక్కో విడతలో రెండు వేల రూపాయలు వంతున ఇస్తున్నారు. అలా తాము కూడా మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇస్తామని కూటమి ప్రభుత్వం చెబుతోంది.అంటే మొత్తం 20 వేల రూపాయలలో ఆరు వేల రూపాయలు కేంద్రం నుంచి వచ్చే సాయం పోనూ కూటమి ప్రభుత్వం చెల్లించేది 14 వేల రూపాయలు అన్న మాట. ఇక లబ్దిదారులు ఎంత మంది ఉంటారు అన్న చర్చ కూడా ఉంది. మామూలుగా అయితే ఏపీలో రైతులు 60 లక్షలకు పైబడి ఉన్నారని లెక్క అయితే ఉంది. కానీ ఈ మొత్తం రైతులకు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ఇవ్వడం లేదు. కేవలం 42 లక్షల




మందికి మాత్రమే ఈ పథకం కింద నిధులు అందుతున్నాయి. అయితే అర్హులను మరో మూడు లక్షల మందిని గుర్తించి వారికి కూడా పథకం వర్తింప చేస్తామని కేంద్ర అధికారులు చెబుతున్నారు.ఆ లెక్కన చూసుకుంటే 45 లక్షల మంది అన్న మాట. మరి రాష్ట్రంలో అరవై లక్షల మంది ఉంటే మిగిలిన పదిహేను లక్షల మంది సంగతి ఏమిటి అన్న ప్రశ్నలు వస్తున్నాయి. కానీ ఏపీలో కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర లెక్కలనే తీసుకుని అన్నదాత పథకం అమలు చేయాలనుకుంటే ఆ 15 లక్షల మందికి అన్యాయం జరుగుతుంది అని అంటున్నారు.అయితే లబ్దిదారులను పీఎం కిసాన్ పథకంతో సరిపోల్చుకుని అన్న దాత పథకం ఇవ్వాలని చూస్తున్నారు అని అంటున్నారు. దాంతో వీరే ఇక మీదట అన్నదాత సుఖీభవ లబ్దిదారులు కూడా అవుతారు అని అంటున్నారు. వీరు కాకుండా ప్రత్యేకంగా గురించి ఇవ్వాలీ అంటే మొత్తం 20 వేల రూపాయలు ఒక్కో రైతు ఖాతాలో వేయాలి. అది ఇబ్బందికరం అవుతుంది.అంతే కాకుండా ప్రత్యేకంగా వారికి ఇస్తే కేంద్ర నిధులతో సంబంధం లేకుండా మాకూ ఇరవై వేలు ఇవ్వాలని ఈ 45 లక్షల మంది కూడా కోరుతారు. దాంతో కేంద్రం పెట్టిన మార్గదర్శకాల మేరకు వారు ఎంపిక చేసిన రైతులను వారినే లబ్దిదారులుగా గుర్తించి పథకం అమలు చేయాలని కూటమి ఆలోచిస్తోంది అని వార్తలు వస్తున్నాయి.మరి ఇదే కనుక జరిగితే మొత్తం ఏపీ రైతాంగంలో నాలుగవ వంతు పథకం అందక మిగిలిపోతారు అని అంటున్నారు. వారు ప్రభుత్వం మీద ఆగ్రహంగా ఉంటారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కేంద్ర పథకంతో సంబంధం లేకుండా మొదట ఇస్తామన్న 20 వేల రూపాయలను అందరికీ వర్తింపచేయాలన్న డిమాండ్ కూడా ఉంది.అయితే రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ లో 6,300 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఆ మేరకే లబ్దిదారులకు పథకం అందుతుందని అంటున్నారు. వైసీపీ నాయకులు మాత్రం
ఏపీలో ఉన్న మొత్తం 60 లక్షల మంది రైతులకు పథకం వర్తింప చేయాలనీ అంటే 10 వేల కోట్లకు పైగా బడ్జెట్ అవుతుందని కూటమి ప్రభుత్వంలో లబ్దిదారులను తగ్గిస్తే ఊరుకోమని చెబుతున్నారు. చూడాలి మరి ఈ పథకం అమలు అయితే ఎలా ఉంటుందో.

# ఆ బిడ్డకు తండ్రి నేను కాదేమో..
## మాజీ భార్యపై ఎలన్ మస్క్ షాకింగ్ కామెంట్స్



**అమెరికా:**ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మరోసారి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తన మాజీ ప్రియురాలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్లే సెయింట్ క్లేర్‌కు పుట్టిన బిడ్డ తన 13వ సంతానం కాదనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ బిడ్డ ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి కూడా తనకు లేదని షాకింగ్ కామెంట్స్ చేశారు.కొన్నేళ్ల క్రితం మస్క్, ఆష్లే ప్రేమలో ఉండగా వారికి ఒక మగ బిడ్డ జన్మించాడు. అయితే ఆ తర్వాత వారి బంధం ముగిసింది. కోర్టు ఆదేశాల ప్రకారం.. మస్క్ ఆష్లేకు ఏటా 5 లక్షల డాలర్లు ఖర్చుల నిమిత్తం చెల్లిస్తున్నారు.ఈ వ్యవహారం తాజాగా మళ్లీ తెరపైకి వచ్చింది. అమెరికాకు చెందిన హక్కుల కార్యకర్త లారా లూమర్.. ఆష్లే సెయింట్ క్లేర్‌పై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఆష్లే తన అందంతో ధనవంతులను ఆకర్షిస్తుందని, లక్ష డాలర్ల విలువైన కారులో తిరుగుతూ కెమెరాకు చిక్కిందని లూమర్ ఆరోపించారు. ఆ కారును మస్క్ బహుమతిగా ఇచ్చారని ఆష్లే గర్వంగా చెప్పుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తన బిడ్డ కోసమే ఆష్లే ఆ టెస్లా కారును అమ్ముకుంటున్నట్లు చెబుతున్న వీడియోను కూడా లూమర్ షేర్ చేశారు.లూమర్ పోస్ట్‌పై స్పందించిన ఎలాన్ మస్క్.. ఆ బిడ్డ తన బిడ్డ కాదనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. “ఆ బాబు నా బిడ్డా? కాదా? అనేది నాకు తెలియదు. అంతేకాదు.. ఆ బిడ్డ ఎవరో తెలుసుకోవాలని నాకు లేదు. న్యాయస్థానం ఆదేశాలు కూడా అవసరం లేదు. నిజం ఏంటో తెలీదు కాబట్టి.. నేను ఇప్పటి వరకు ఆమెకు 2.5 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.21 కోట్లు) ఇచ్చాను. ఏటా 5 లక్షల డాలర్లు పంపాను” అని మస్క్ బదులిచ్చారు.మస్క్ వ్యాఖ్యలపై ఆష్లే సెయింట్ క్లేర్ తీవ్రంగా స్పందించారు. తాను గర్భవతిగా ఉన్న సమయంలోనే బిడ్డకు తండ్రి ఎవరో తెలుసుకోవడానికి పరీక్ష చేయించమని మస్క్‌ను కోరితే ఆయన వద్దన్నారని ఆమె కౌంటర్ ఇచ్చారు. “బిడ్డ కడుపులో ఉన్నప్పుడే టెస్ట్ చేయించమంటే.. నువ్వు వద్దన్నావు. నాకు డబ్బులు కూడా సక్రమంగా పంపటం లేదు. మన బిడ్డ కోసం పంపుతున్నావు.. నన్ను ఇబ్బంది పెట్టడానికి తక్కువ మొత్తం ఇస్తున్నావు. కానీ, నువ్వు నీ కొడుకును ఇబ్బందిపెడుతున్న విషయం మరిచిపోతున్నావు. సోషల్ మీడియాలో నా పరువు తీయడానికి ప్రయత్నిస్తున్నావు” అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వివాదం ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదలైంది. ఆష్లే సెయింట్ క్లేర్ తాను ఒక బిడ్డకు జన్మనిచ్చినట్లు ప్రకటించారు. బిడ్డ సంరక్షణ కోసం ఆమె న్యూయార్క్ సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. మస్క్ తన బిడ్డను కేవలం మూడుసార్లు మాత్రమే కలి శాడని, బిడ్డ సంరక్షణలో అతడికి ఎలాంటి భాగస్వామ్యం లేదని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా తమ ఇద్దరి మధ్య ఉన్న సంబంధం గురించి బయటపెట్టకుండా మస్క్ ప్రయత్నించారని కూడా ఆమె వెల్లడించారు. తన బిడ్డకు మస్క్ తండ్రి అని వాదిస్తూ, గర్భం దాల్చిన సమయంలో తాను వేరే ఎవరితోనూ లైంగిక సంబంధం పెట్టుకోలేదని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి ఎలాన్ మస్క్ చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు మరోసారి ఆయన వ్యక్తిగత జీవితాన్ని చర్చనీయాంశంగా మార్చాయి. ఈ వివాదం ఎంతవరకు వెళ్తుందో చూడాల్సి ఉంది.

# ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకు
## ‘రోడ్‌బ్లాక్’గా మారిన ఒక ఇల్లు

**ఢిల్లీ:**ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే.. చార్ ధామ్ యాత్రకు దగ్గరి దారి. ఇది పూర్తయితే ఎంతో మంది భక్తులకు సౌకర్యంగా ఉంటుంది. కానీ ఒకే ఒక్క కుటుంబం.. వారి ఇల్లు ఆ రోడ్డు నిర్మాణంతో తాము వీధిన పడలేమంటూ పోరాడుతోంది. దాదాపు 27 ఏళ్లు గా ఈ ఎక్స్ ప్రెస్ వేను అడ్డుకుంటోంది. అంతా పూర్తయ్యి మధ్యలో వీరి ఇల్లు కారణంగా నిర్మాణం ప్రారంభించలేకపోతున్నారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకు ‘రోడ్‌బ్లాక్’గా మారిన ఒక ఇల్లు కథను ఇప్పుడు తెలుసుకుందాం.1990వ దశకంలో వీర్సేన్ సరోహా తన కుటుంబంతో కలిసి ఢిల్లీ సమీపంలోని మండోలాలో 1600 చదరపు మీటర్ల స్థలంలో ఉన్న ఒక సాధారణ ఇంట్లో నివసించేవారు. ఆ సమయంలో ఆ ప్రాంతం పూర్తిగా గ్రామీణ ప్రాంతం. ఇళ్లు, పొలాలు అక్కడక్కడ విస్తరించి ఉండేవి. 1998లో ఉత్తరప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఢిల్లీ-ఘజియాబాద్ సరిహద్దుకు సమీపంలోని ఆరు గ్రామాల్లో 2614 ఎకరాల భూమిని సేకరించి మండోలా హౌసింగ్ స్కీమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రకటించింది. చాలా కుటుంబాలు తమ భూములను ప్రభుత్వానికి అప్పగించడానికి అంగీకరించాయి.అయితే వీర్సేన్ మాత్రం తన భూమిని ఇవ్వడానికి నిరాకరించారు. ఆయన తన పోరాటాన్ని అలహాబాద్ హైకోర్టుకు తీసుకువెళ్లారు. హైకోర్టు ఆయన భూమి సేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుండి ఆ కుటుంబం సంవత్సరాల తరబడి న్యాయ పోరాటం చేస్తూనే ఉంది. ప్రస్తుతం ఈ కేసును వీర్సేన్ మనవడు పోరాడుతున్నారు.చాలా కాలం పాటు నిరసనలు.. పథకం అభివృద్ధిలో జాప్యం కారణంగా ఆ ప్రణాళిక ప్రకారం ఇక్కడ నివాస గృహాలు నిర్మించబడవని అందరూ గ్రహించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తన ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే కోసం భూమిని సేకరించడం ప్రారంభించడంతో హౌసింగ్ బోర్డు తన ప్రయత్నాలను విరమించుకుంది. చాలా కుటుంబాలు భూసేకరణకు అంగీకరించినప్పటికీ వీర్సేన్ కుటుంబం మాత్రం తమ నిర్ణయానికి కట్టుబడి ఉంది. 1990ల నుండి ఈ ఇల్లు తన అసలు స్థితిని కొనసాగించింది. కానీ చుట్టుపక్కల పరిసరాలు పూర్తిగా మారిపోయాయి. ఈ రహదారి అక్షరధామ్‌ను ఉత్తరాఖండ్ కొండలతో కలుపుతూ నిర్మితమవుతోంది.- రెండు భాగాలుగా నిర్మాణ పనులునేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఎక్స్‌ప్రెస్‌వేను అక్షరధామ్ నుండి ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే వరకు రెండు భాగాలుగా



నిర్మిస్తోంది. మొదటి భాగం అక్షరధామ్ నుండి లోని (ఉత్తరప్రదేశ్ సరిహద్దు) వరకు 14.7 కిలోమీటర్లు, రెండవ భాగం లోని నుండి ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వేలోని ఖేక్ర వరకు 16 కిలోమీటర్ల మేర ఉంటుంది. వీర్సేన్ యొక్క 1,600 చదరపు మీటర్ల ఇల్లు అడ్డుగా ఉండటంతో ఈ రెండు భాగాలు దాదాపు పూర్తయ్యాయి.మొత్తం 212 కిలోమీటర్ల ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ రహదారి ఈ జూన్‌లో ప్రారంభం కావాల్సి ఉంది. అయితే వీర్సేన్ యొక్క ఖాళీ రెండు అంతస్తుల ఇల్లు కారణంగా దీని ప్రారంభం ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇంటి యజమాని.. అతని కుటుంబం సుప్రీంకోర్టులో న్యాయపరమైన అభ్యంతరాలు దాఖలు చేయడంతో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం నిలిచిపో యింది.మండోలా హౌసింగ్ ప్రాజెక్ట్ అభివృద్ధిని ప్రకటించిన సమయంలో ప్రభుత్వం చదరపు మీటరుకు రూ. 1,100 నష్టపరిహారం చెల్లించింది. దీని కారణంగా దాదాపు 1,000 మంది రైతులు.. ఇంటి యజమానులు ప్రభావితమయ్యారని నవభారత్ టైమ్స్ నివేదించింది.సంవత్సరాల క్రితం అందించిన చెల్లింపులను మొత్తం 94% మంది అంగీకరించారు. ప్రభుత్వం అందించిన చెల్లింపును తిరస్కరించిన అరుదైన వ్యక్తుల సమూహంలో వీర్సేన్ ఒకరు.మండోలాలో మెరుగైన నష్టపరిహారం కోసం జరిగిన నిరసనకు నాయకత్వం వహించిన నీరజ్ త్యాగి ప్రకారం.. వివాదంలో ఉన్న ఇరు పక్షాలు ఎక్కువ చెల్లింపులు పొందాలని కోరుకున్నాయి. 2007లో వీర్సేన్ అలహాబాద్ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. 2010లో వీర్సేన్ భూమిని స్పష్టంగా గుర్తించాలని యూపీ హౌసింగ్ బోర్డును ఆదేశిస్తూ తీర్పు వెలువడింది. అయితే, ఆయన కేసు పరిష్కారమయ్యేలోపే వీర్సేన్ మరణించారు.2017 నుండి 2020 వరకు తమ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసింది. మండోలా సమీపంలో ఒక రాంప్‌ను నిర్మించడానికి భూమి అవసరమైంది. 2020లో హౌసింగ్ బోర్డు తమ భూమి యాజమాన్యంలో కొంత భాగాన్ని, ఆ ఇంటితో సహా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు విడుదల చేసింది. 2024లో వీర్సేన్ సరోహా మనవడు లక్ష్యవీర్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఆ భూమిని హౌసింగ్ బోర్డుకు ఇవ్వకూడదని వాదించారు. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టులోని లక్నో బెంచ్‌కు బదిలీ చేసింది. ఏప్రిల్ 16న లక్నో బెంచ్ ఈ విషయంపై విచారణ జరపనుంది.ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ ప్రజలకు చాలా ముఖ్యమైనది కాబట్టి, ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ రహదారి ప్రారంభం ఈ న్యాయ ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది.అక్షరధామ్ ,మధ్య ప్రయాణం ఢిల్లీ నుండి బాగ్‌పత్ వరకు మొత్తం ప్రయాణ సమయాన్ని 30 నిమిషాల కంటే తక్కువకు తగ్గిస్తుంది.

# మన సికింద్రాబాద్ నుంచి టూర్ ప్యాకేజీ
## ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**సికింద్రాబాద్ :**వేసవి సీజన్‌లో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. తిరువణ్ణామలై (అరుణాచలం)- రామేశ్వరం- కన్యాకుమారి పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రవేశపెట్టింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. మే 22వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళు ుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో తిరువణ్ణామలై- రామేశ్వరం- మధురై- కన్యాకుమారి, తిరువనంతపురం- తిరుచ్చి- తంజావూరు ఉన్నాయి. తిరువణ్ణామలైలో అరుణా చలేశ్వ



రుడిని దర్శించుకోవచ్చు. రామేశ్వరం- రామనాథ స్వామి ఆలయం, మధురై- మీనాక్షి అమ్మ వారు, కన్యాకుమారి- కుమారి అమ్మన్ ఆలయం, వివేకానంద రాక్ మెమోరియల్‌ను సందర్శించవచ్చు.తిరువనంతపురంలో అనంత పద్మనాభస్వామి ఆలయం, తిరుచ్చిలో శ్రీరంగనాథ స్వామి దేవస్థానం, తంజావూరులో బృహదీశ్వర ఆలయాలను దర్శించే వీలుందీ టూర్ ప్యాకేజీ ద్వారా. తంజావూరుతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,700 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,700 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీలో పెద్దలకు 22,900, పిల్లలకు 21,700 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీలో పెద్దలకు 29,900, పిల్లలకు 28,400 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

# భూవివాదం.. కొనసాగిన బీజేపీ నాయకుల నిర్బంధాలు.. పార్లమెంట్ లో చర్చ, లేటెస్ట్ అప్డేట్స్

**హైదరాబాద్ :**హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూ వివాదం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆదివారం నాడు ఉగాది పండుగ రోజున వందల సంఖ్యలో పోలీసులు క్యాంపస్ లోకి ప్రవేశించి జెసిబిలతో భూములను చదును చేయడంతో రగడ మొదలైంది.ప్రస్తుతం ఈ వ్యవహారంపైన మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుబాటులో ఉన్న మంత్రులతో... పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమావేశం అయ్యారు. అయితే ఈ భేటీలో భూముల వ్యవహారం, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక పార్లమెంట్ లో కూడా హెచ్ సీయూ భూముల వివాదంపై చర్చ జరుగుతుంది. నేడు రాజ్యసభ జీరో అవర్ లో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ అంశాన్ని చర్చకు తీసుకువచ్చారు.ఆ భూముల వేలం ఆపాలని ఆయన కోరారు. అరుదైన పక్షులు, వృక్ష జాతులు ఉన్నాయని వాటిని కాపాడాలని విజ్ఞప్తి




చేశారు. ఉగాది పండుగ నాడు అర్ధరాత్రి హెచ్ సీయూ భూముల్లో బుల్డోజర్ లు నడిచా యని పేర్కొన్నారు. భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు యుద్ధం ప్రకటిం చారని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కొనసాగటం లేదని, రాహుల్, రేవంత్ రాజ్యాంగం కొనసా గుతు ందని అన్నారు. ఉచిత పథకాల అమలు కోసం భూములను అమ్మొద్దని ఆయన సూచించారు.ఇదిలా ఉంటే ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను సందర్శించేందుకు సిద్ధం అయిన నాయకులను పోలీసులు నిర్బంధించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం సమీపంలోని ఈ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టె ఉద్దేశ్యంతో ప్రభుత్వ అధికారులు చదును చేసే పనులను చేపట్టారు. భూవివాదం నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించేందుకు బయల్దేరిన బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పలువురు గృహ నిర్బంధం హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డగించారు. హెచ్‌సీయూ సందర్శనకు పిలుపునిచ్చిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. వివిధ జిల్లాల నుంచి హెచ్‌సీయూ సందర్శనకు బయల్దేరిన పలు యువజన, విద్యార్థి విభాగాల నాయకులను కూడా పోలీసులు ఎక్కడికక్కడే అడ్డుకున్నారు.ప్రభుత్వ తీరుపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఆగ్రహంకాగా, ప్రభుత్వ తీరును రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బుల్డోజర్లను వాడి భూములను చదును చేయటం వల్ల అక్కడి జీవావరణం దెబ్బ తింటోందని, ఈ విషయమై ప్రభుత్వం ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందనీ ఆయన ఆరోపించారు. ఈ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీలోనూ విద్యార్థుల ఆందోళన
ఈ భూములపై హైకోర్టులో కేసు కూడా విచారణలో ఉందని, భూములను కాపాడాలంటూ... ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థి సంఘాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ యూనివర్శిటీలో భూములను పరిరక్షించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. భూములతో పాటు అక్కడి వన్య ప్రాణులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణాలో మూడునెలలు భానుడి భగభగలు..
## నేటినుండి వరుణుడి పలకరింపులు

**అమరావతి:**మార్చి నెలలోనే ఎండలు నిప్పుల కుంపటిని తలపించాయి. ప్రస్తుతం ఏప్రిల్ మాసంలో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.మూడునెలలు తీవ్ర వడగాలులకు అవకాశం రాబోయే మూడు నెలల పాటు అనేక ప్రాంతాలలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, సాధారణం కంటే రెండు నుంచి మూడు నాలుగు రోజులపాటు ఎక్కువగా వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. కనుక మూడు నెలలు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సహజ ంగా ఈ మూడు నెలలలో నాలుగు నుంచి ఏడు రోజుల వరకు వడగా లులు నమోదు అవుతాయి కానీ ఈసారి ఇవి మరిన్ని రోజులు కొన సాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఇదే సమ యంలో మూడు నెలల నిప్పుల కుంపటికి ముందు రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని కూడా



వాతావరణ శాఖ వెల్లడిం చింది.వడగళ్ళ వానలు పడే చాన్స్‌రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.కొన్ని జిల్లాలలో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు, ఎల్లుండి చాలా ప్రాంతాలలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.
గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు నమోదు అవుతాయని పేర్కొంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, వనపర్తి, గద్వాల, వికారాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్,
నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాల ప్రజలు, రైతాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



# రోహిత్ బ్యాటర్‌గా రాణించాలి

**• ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్**

ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ తొలి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పొందిన తర్వాత ఆదివారం సొంతగడ్డ ముంబైపై తొలి మ్యాచ్ ఆడిన ముంబై.. కోల్ కతా నైట్ రైడర్స్ పై ఎనిమిది వికెట్లతో ఘన విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో పది నుంచి ఆరో స్థానానికి ఎగబాకింది. ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ (63 నాటౌట్), అరంగేట్ర బౌలర్ అశ్వనీ కుమార్ (4 వికెట్లు)తో సత్తా చాటి టాప్ ఫర్మార్లుగా నిలిచారు. దీంతో 116 పరుగులకు ఆలౌటైన కేకేఆర.. కేవలం 117 పరుగుల టార్గెన్ ను ముంబై ముందుంచింది. అయితే ఈజీ టార్గెట్ ను ఛేజ్ చేయడంలో ముంబై బ్యాటర్ రోహిత్ శర్మ చెలరేగుతాడనకుంటే దాదాపు బంతికో పరుగు చొప్పున చేసి 13 పరుగులకే ఆలౌటయ్యాడు. ఈ సీజన్ లో మూడు మ్యాచ్ లాడిన హిట్ మ్యాన్ 0, 8, 13 పరుగులతో ఓవరాల్ గా 21 పరుగులే సాధించాడు. దీంతో అతని మీద విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ .. రోహిత్ శర్మ వైఫల్యాలపై ఘాటుగా స్పందించాడు. అక్కడ రోహిత్ ప్లేస్ లో ఎవరైనా ఉన్నట్లయితే ఆ ఆటగాడిని తప్పించేవారని పేర్కొన్నాడు. గత సీజన్ నుంచి ముంబై టీమ్ లో కేవలం బ్యాటర్ గా మాత్రమే రోహిత్ ఆడుతున్నాడు. కెప్టెన్ గా హార్దిక్ పాండ్యాకు పగ్గాలను టీమ్ మేనేజ్మెంట్ అప్పగించింది. ఇక ఈ సీజన్ లో రోహిత్ దాదాపు గా ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతున్నాడు. దీంతో బ్యాటర్ గా కనీస ప్రదర్శన చేయడం రోహిత్ విధి అని వాన్ చెబుతున్నాడు. సీనియర్ రోహిత్ ఇచ్చే ఆరంభాలతోనే జట్టు పుంజుకుంటుందని పేర్కొన్నాడు. తను ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతుండటంతో కనీసం తన సారథ్య సలహాలను కూడా జట్టు అవసరం పడటం లేదని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇండియన్ వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ గా రోహిత్ శర్మ వ్యవహరిస్తున్నాడు. అతని సారథ్యంలో గత కొంతకాలంగా అద్భుతంగా ఆడుతోంది. మరపురాని విజయాలను తన సొంతం చేసుకుంది గతేడాది టీ20 ప్రపంచకప్, ఈ ఏడాది ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను భారత్ నెగ్గింది. ఇవి కూడా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సాధించింది. ప్రస్తుతం క్రికెట్లో రోహిత్ ని మించి అత్యుత్తమ సారథి లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి రోహిత్ ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడం ముంబై చేస్తున్న పొరపాటని వాన్ అభిప్రాయ పడ్డాడు. జట్టుకు ఐదుసార్లు కప్పును అందించిన అతని సేవలను వినియోగించుకోవాలని సూచించాడు. ఇక 2020 నుంచి ముంబై కప్పు కొట్టలేదు. గతేడాది పాండ్యా సారథ్యంలో టోర్నీలోనే అత్యధమంగా పదో స్థానంలో ముంబై నిలిచింది. ఈ నేపథ్యంలో టీమ్ మేనేజ్మెంట్ మరోసారి దీనిపై ఆలోచన చేయాలని సూచించాడు. ఇక ఈ సీజన్ లో మూడు మ్యాచ్ లు ఆడిన ముంబై.. రెండింటిలో ఓడిపోయి, ఒక్కదాంట్లోనే గెలిచింది.

# ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం..

**• రూ.30 లక్షలు దక్కించుకున్న అశ్వని కుమార్**



ఐపీఎల్? 18వ సీజన్?లో యంగ్ ప్లేయర్స్ దుమ్ము రేపుతున్నారు. అనామకులుగా లీగ్?లోకి ఎంట్రీ ఇచ్చి తమ ప్రదర్శనలతో సగర్వంగా క్రికెట్ ప్రంపచానికి వారిని వారు పరిచయం చేసుకుంటున్నారు. ఇటీవల సూపర్ ఇన్నింగ్స్?తో ముంబయి జట్టుకు చెందిన విఘ్నేశ్ పుతుర్ మెరిశాడు. ఇప్పుడు అదే జట్టు నుంచి మరో పేస్ సంచలనం క్రికెట్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. అతడే అశ్వని కుమార్. మొహాలికి చెందిన అశ్వని కుమార్ ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం చేశాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లోనే 3 ఓవర్లలో 24 పరుగులు సమర్పించి 4 వికెట్లు కూల్చి రికార్డు సృష్టించాడు. కోల్‌కతా నడ్డి విరిచి 116 పరుగులకే ఆలౌట్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఆడిన ఫస్ట్ మ్యాచ్‌తోనే అదరగొట్టిన అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఇటీవలే ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. తన కుమారుడికి క్రికెటంటే ప్రాణం అని, ఎప్పటికప్పుడు తన స్కిల్?ను పెంచుకునేందుకు పరితపించేవాడని అశ్విని నాన్న హర్కేశ్ కుమార్ అన్నాడు. ' అశ్విని కుమార్ ఎండనక, వాననక చాలా కష్టపడేవాడు. శిక్షణకు అస్సలు డుమ్మా కొట్టేవాడు కాదు. ట్రైనింగ్ ముగించుకుని ఎప్పుడో రాత్రి పదిగంటలకు ఇంటికి వచ్చేవాడు. తిరిగి ఉదయం అయిదుగంటలకే క్రికెట్ అకాడమీకి వెళ్లేవాడు. కొన్నిసార్లు సైకిల్ మీద కూడా అంతదూరం వెళ్లేవాడు అశ్విని. మరి కొన్ని సందర్భాల్లో షేర్‌ఆటోలో వెళ్లేందుకు రూ.30 నన్ను అడిగి తీసుకునేవాడు. అలాంటి అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ రూ.30 లక్షలకు వేలంలో కొనుగోలు చేసింది. తాను తీసుకున్న ప్రతిపైసాకూ అశ్విని న్యాయం చేశాడు. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి వికెట్లు పడగొట్టాడు. ముంబయి విజయానికి కృషి చేశాడు' అని హర్కేశ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశాడు. కాగా యంగ్ టాలెంట్?ను ప్రోత్సహించడంలో ముంబయి ఇండియన్స్ ఎప్పుడూ ముందుంటుంది. గత దశాబ్ద కాలంలో పలువురు యువ ప్లేయర్లలో ఉన్న ప్రతిభ గుర్తించి వేలంలో కొనుగోలు చేసింది. అలా యంగ్ ప్లేయర్స్?కు ముంబయి ఇప్పటికీ ఎంతో మందికి అవకాశాలు కల్పించింది. వారు ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి క్రికెట్?లో రాణిస్తు న్నారు. అలా ప్రస్తుత సీజన్?లో అశ్వని కుమార్, విఘ్నేశ్ పుతూర్ వెలుగులోకి వచ్చారు. అయితే ఆ ఫ్రాంచైజీ కొత్త టాలెంట్?ను గుర్తించడంలో మేనేజ్?మెంట్ టీమ్? కీలక పాత్ర పోషిస్తుంది. దేశీయ క్రికెట్, లీగ్?ల్లో ఆడుతున్న టాలెంటెడ్ ప్లేయర్స్?ను గుర్తించి ఈ టీమ్? యాజమాన్యం దృష్టికి తీసుకుస్తుంది. ఆ తర్వాత వారిని వేలంలో కొనుగోలు చేసి అవకాశాలు కల్పిస్తున్నారు. డిఫరెంట్ యాక్షన్?తో పేసర్ జస్ప్రీత్ బుమ్రాలోని టాలెంట్?ను గుర్తించిన ముంబయి 2013లో కొనుగోలు చేసింది.2015, 2017, 2019, 2020లో ముంబయి ఇండియన్స్ ఐపీఎల్ టైటిల్ గెలవడంలో హార్దిక్ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం టీమ్ ఇండియా పరిమిత ఓవర్ల జట్టులో సభ్యుడు. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ భారత్ గెలవడంలో పాండ్య పాత్ర ఉంది. మరోవైపు, కృనాల్ పాండ్యను 2016 వేలంలో ముంబయి కొనుగోలు చేసింది. ప్రస్తుతం టీమ్ఇండియా తరఫున వన్డే, టీ20లు ఆడుతున్నాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మను 2022

# ఆర్సీబీ టాప్ ప్లేస్ కొన్నాళ్లే..

**• భారత మాజీ విధ్వంసక ఓపెనర్ సెహ్వాగ్**



ఈ సీజన్ లో మూడుసార్లు ఫైనలిస్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు హవా నడుస్తోంది. వంద శాతం సక్సెస్ రేట్ తో విజయాలు సాధించింది. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్ ల్లోనూ గెలిచింది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రెండో మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై అలవోక విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. అయితే తాజాగా ఆర్సీబీని ట్రోల్ చేస్తూ, భారత మాజీ విధ్వంసక ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కామెంట్లు చేశాడు. ఆర్సీబీ ఒక పేద జట్టని, కొంతకాలంగా టాప్ ప్లేస్ ను ఎంజాయ్ చేస్తోందని, అది ఎంత కాలం ఉంటుందో తెలియదని, అప్పటివరకు అస్వాదించమన్నట్లుగా పేర్కొన్నాడు. ఐపీఎల్ ప్రారంభమైన 17 సీజన్ల నుంచి ఆర్సీబీ ఆడుతోంది. అయితే ఇప్పటవరకు ఒక్కసారి కూడా కప్పు కొట్టలేదు. మూడుసార్లు ఫైనల్ కు వెళ్లినా, డెక్కన్ ఛార్జర్స్ (ఇప్పుడు మనుగడలో లేదు), చెన్నై, సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో కప్పులేని పేద జట్టు అని సెహ్వాగ్ ట్రోల్ చేశాడు. ఇక ఐపీఎల్లో ఆడుతున్న పది జట్లలో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కప్పు సాధించలేదు. ఇక 2022 నుంచి ఆడుతున్న లక్నో సూపర్ జెయింట్స్ ఖాతాలో కప్పు లేదు. ఆ జట్టు కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఈ నేపథ్యంలో ఈ నాలుగు జట్లు కప్పు లేని పేద జట్లని సెహ్వాగ్ చమత్కరించాడు. ఐపీఎల్ లోని అన్ని జట్లు చాలా రిచ్ అని, ఏడాది, ఐదారు వందల కోట్లను సంపాదిస్తాయని పేర్కొన్నాడు. మరోవైపు ఆర్సీబీని పేద జట్టు అని ట్రోల్ చేసిన సెహ్వాగ్ ను కొంతమంది ఆర్సీబీ అభిమానులు కూడా ట్రోల్ చేస్తున్నారు. ఐపీఎల్ ఆడిన ఆటగాళ్లలో సెహ్వాగ్ ప్రాతినిధ్యం వహించిన జట్లు టైటిల్ గెలవలని, ఈ రకంగా చూస్తే సెహ్వాగ్ కూడా పేదోడేనని పలువురు ట్రోల్ చేస్తున్నారు. ఐపీఎల్ ఆరంభంలో సొంత నగరానికి చెందిన ఢిల్లీ డేర్ డేవిల్స్ కు ఆడిన సెహ్వాగ్, ఆ తర్వాత పంజాబ్ కింగ్స్ కు ఆడాడు. ఆ తర్వాత కొంతకాలనికి రిటైర్ అయ్యాడు. ఈ రెండు జట్లు కూడా ఐపీఎల్ టైటిల్ సాధించలేదని గుర్తు చేస్తున్నాడు. ఇక ఈసారి ఐపీఎల్ ఆసక్తికరంగా సాగుతోంది. లీగ్ లో ఒక పంజాబ్ మినహా మెజారిటీ జట్లు మూడేసి మ్యాచ్ లను పూర్తి చేశాయి. ఆర్సీబీ పాయింట్ల పట్టికలో నెం.1 స్థానంలో కొనసాగుతుండగా, డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ అట్టడుగున పదో స్థానంలో నిలిచింది. బుధవారం పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మద్య మ్యాచ్ జరుగుతుంది. ఇరుజట్లు తమ చివరి మ్యాచ్ లో గెలిచి మంచి జోరుమీదున్నాయి.

# కేకేఆర్‌తో తలపడే సన్‌రైజర్స్ తుది జట్టు ఎంపిక




ఐపీఎల్ 2025 సీజన్‌లో వరుస పరాజయాలతో చతికిలపడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం కోల్‌కతాలోని ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో చిత్తయ్యిం ది. భారీ స్కోరే లక్ష్యంగా బ్యాటింగ్ చేస్తూ అనవసర షాట్లతో మూల్యం చెల్లించుకుంటుంది. బ్యాటింగ్ వైఫల్యంతో బౌలర్లు పూర్తిగా తేలిపోతున్నారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో విజయం సాధించి గెలుపు బాట పట్టాలని సన్‌రైజర్స్ పట్టుదలతో ఉంది. మరోవైపు కేకేఆర్ పరిస్థితి కూడా సన్‌రైజర్స్‌లానే ఉంది. ఓటమితో ఈ సీజన్‌ను ప్రారంభించిన ఆ జట్టు.. రాజ స్థాన్ రాయల్స్‌పై ఘన విజయాన్నందుకుంది. కానీ ముంబై ఇండియన్స్‌తో ఘోర పరాజయాన్ని చవిచూ సింది. ఈ క్రమంలోనే సొంతగడ్డపై సన్‌రైజర్స్‌ను కట్టడి చేయాలని కేకేఆర్ భావిస్తోంది. ఈ క్రమంలోనే ఈ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పరాజయం అనంతరం తుది జట్టులో మార్పులు చేస్తామని కెప్టెన్ ప్యాట్ కమిన్స్ హింట్ ఇచ్చాడు. టీమ్ కాంబినేషన్‌కు సంబంధించిన ఆప్షన్స్‌ను పరిశీలిస్తామని చెప్పాడు. బ్యాటింగ్, బౌలింగ్ బలహీనతలను అధిగమించేం దుకు అవసరమైతే కీలక ఆటగాళ్లను కూడా పక్కనపెడుతామని స్పష్టం చేశాడు. బ్యాటింగ్ లైనప్ బలంగానే ఉన్నా.. భారీ స్కోర్ చేయాలనే ఆలోచనలతో అనవసర షాట్లతో సన్‌రైజర్స్ మూల్యం చెల్లించుకుంటుంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ ఇదే జరిగింది. పరిస్థితులకు తగ్గట్లే ఆడే ప్రయత్నం సన్‌రైజర్స్ చేయలేకపోతుంది. కేకేఆర్‌తో మ్యాచ్ గెలవాలంటే సన్‌రైజర్స్ తమ అప్రోచ్‌ను మార్చుకోవాలి. ప్రతీసారి 300 పరుగులే లక్ష్యంగా ఆడితే కుదురదు. అయితే టీమ్‌కాంబినేషన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్పులు చేసే అవకాశం ఉంది. తొలి మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన అభినవ్ మనోహర్‌పై వేటు వేయనున్నారు. అతని స్థానంలో సచిన్ బేబీ లేదా అథర్వ టైడ్‌ను ఆడించవచ్చు. గత మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన వియాన్ మల్డర్‌ను కూడా తప్పించనున్నారు. ఆడమ్ జంపాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడుకోనున్నారు. బౌలింగ్ విభాగంలో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది. గత మ్యాచ్‌లో జీషన్ అన్సారీ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కాబట్టి అతను తుది జట్టులో కొనసాగించే అవకాశం ఉంది. పేస్ విభాగంలో కూడా మార్పులు జరగనున్నాయి. హర్షల్ పటేల్ స్థానంలో జయదేవ్ ఉనాద్కత్‌ను తుది జట్టులోకి తీసుకోవచ్చు. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ శుభారంభం అందించాల్సిన అవసరం ఉంది. ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్‌లతో పాటు అనికేత్ వర్మ చెలరేగితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరగుండదు. గత మ్యాచ్‌లో యువప్లేయర్ అనికేత్ వర్మ హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. భారీ సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. కానీ అతనికి మరో ఎండ్‌లో సహకారం లభించలేదు. బౌలింగ్ విభాగంలో షమీ, ప్యాట్ కమిన్స్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. ముఖ్యంగా షమీ వైఫల్యం ఆరెంజ్ ఆర్మీని ఆందోళనకు గురిచేస్తోంది.కేకేఆర్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్/సచిన్ బేబీ/అథర్వ టైడ్, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్/జయదేవ్ ఉనాద్కత్, జీషన్ అన్సారీ, మహమ్మద్ షమీ ఇంపాక్ట్ ప్లేయర్:

# బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్న కోహ్లీ

**- సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీ అధికారిక ప్రకటన**

క్రికెట్ డొమెస్టిక్ లీగ్‌ల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రేజ్ వేరు. ఈ లీగ్?లో ఆడేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఆసక్తి కనబరుస్తారు. వేలంలో తమ పేరును నమోదు చేసుకుంటారు. అయితే మన ఆటగాళ్లు మాత్రం ఇతర దేశాల డొమెస్టిక్ లీగ్‌ల్లో ఆడడం చాలా అరుదు. కానీ, టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్నట్లు ఓ ఫ్రాంచైజీ అఫీషియల్‌గా పోస్ట్ షేర్ చేసింది. క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టోర్నీ బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో సిడ్నీ సిక్సర్స్ జట్టుకు రెండేళ్లపాటు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఏంటీ? విరాట్ బిగ్‌బాష్‌లో ఆడుతున్నాడా నమ్మశక్యంగా లేదా అవును ఈ విషయాన్ని స్వయంగా సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీనే అధికారికంగా ప్రకటించింది. తమ సోషల్ మీడియాలో 'వెల్‌కమ్ కింగ్ కోహ్లీ' అంటూ పోస్ట్ షేర్ చేసింది. దీంతో విరాట్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 'వెల్?కమ్? విరాట్' అంటూ అక్కడి అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు. ఇక ఐపీఎల్?లోనే కాకుండా బిగ్‌బాష్ లీగ్‌లోనూ విరాట్? బ్యాటింగ్? చూడవచ్చని సంబర పడిపోతున్నారు. కానీ, ఇది నిజం కాదు. ఏప్రిల్ 1 సందర్భంగా సదరు ఫ్రాంచైజీ అభిమానులను ప్రాంక్ చేసింది. 'ఏప్రిల్ ఫూల్స్?' చేసినట్లు అసలు విషయం చెప్పింది. అయితే సిడ్నీ సిక్సర్స్? మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈ పోస్ట్ పెట్టింది.





## అందం, అభినయంతో అదరగొడుతున్న పాయల్ రాజ్ పుత్

ఆర్ ఎక్స్ 100 సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న చిన్నది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ తన అందచందాలతో ఎప్పుడూ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షార్ట్ డ్రెస్ లో తన గ్లామర్ తో కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. డెమిన్ క్లాత్ తో తయారు చేసిన ఈ డ్రెస్ లో ఋ అమ్మడు చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ పాయల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చేసిన సినిమాలు తక్కువే అయినా ఈ బ్యూటీ యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆర్ ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. మరీ ముఖ్యంగా ఈ సినిమాలో పాయల్ తన గ్లామర్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. పాయల్ రాజ్ పుత్ మొదటి సినిమా మంచి గుర్తింపు తెచ్చినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు. ఆర్ ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ డిస్కో రాజా, వెంకీ మామా, అనగనగా ఓ అతిథి, పకపా. మాయాపేటిక,మంగళ వారం వంటి సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో మంగళవారం మూవీతో మరోసారి ఈ అమ్మడుకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో పాయల్ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ ఎప్పుడూ తన వరస ఫొటో షూట్ తో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ నటి, డెమిన్ క్లాత్ తో తయారు చేసిన సింగిల్ పీస్ షాట్ ధరించి తన అందాలతో మత్తెక్కిస్తుంది. డిఫరెంట్ ఫోజులతో ఉన్న ఈ ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

## సినిమాలు లేక ఖాళీగా ఉన్న సమయంలో పెళ్లి చేసుకున్నా : అదితి

ఇటీవలి కాలంలో చాలా మంది ముద్దుగుమ్మలు పెళ్లి పీటలెక్కారు. కొందరు లవ్ మ్యారేజ్ చేసుకోగా, మరి కొందరు పెద్దలు చూసిన వ్యక్తిని మనువాడారు. అయితే ఇటీవల నటుడు సిద్ధార్థ్‌ని వివాహం చేసుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది అదితి రావు హైదరి. మహా సముద్రం సినిమాలో హీరోయిన్ గా నటించిన అదితి రావు హైదరి తో షూటింగ్ సమయంలో సిద్దార్థ్ కి పరిచయం కాగా, ఆ పరిచయం ప్రేమగా మారి పెళ్లి వరకు వెళ్లింది. ఇరు కుటుంబాల సమక్షంలో వివాహం వైభవంగా జరిగింది. వనపర్తి పెళ్లికి వేదిక అయింది. సిద్ధు, అదితిలు పెళ్లి తర్వాత సోషల్ మీడియాలో తమ పిక్స్ షేర్ చేసుకుంటూ నువ్వే నా సూర్యుడు, నువ్వే నా చంద్రుడు.. నువ్వు నా తారా లోకం అంటూ మిసెస్ అండ్ మిస్టర్ సిద్ధు అని అదితి రావు ఇన్ స్టా లో పోస్ట్ పెట్టగా, ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అయింది. అయితే అదితి తన సినీ ప్రస్థానాన్ని 2006లో మలయాళ చిత్రం "ప్రజాపతి"తో ప్రారంభించింది. ఇందులో ఆమె మమ్ముట్టి సరసన నటించింది. ఇక ఆ తర్వాత వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంది. ఆమె తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. హిందీలో "దిల్లీ 6", "రాక్‌స్టార్", "పద్మావత్" వంటి చిత్రాల్లో నటించగా, తెలుగులో "సమ్మోహనం", "మహాసముద్రం" వంటి సినిమాల్లో నటించి అలరించింది. అదితిలో మంచి టాలెంట్ ఉన్నా కూడా ఆమెకి పెద్ద హిట్స్ పడలేదు. ఆమెకి భరతనాట్యం కూడా వచ్చు. చాలా బాగా చేస్తుంది. అయితే హీరమండి సినిమాలో తన నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయంటూ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది అదితి. హీరామండి తర్వాత తనకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు.. నా నటనకు , డాన్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన అవకాశాలు రాకపోవడం బాధ అనిపించింది. అయితే సినిమాలు లేక ఖాళీగా ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నా అని తెలిపింది. ఇక అదితి ఆమె 1978 అక్టోబర్ 28న హైదరాబాద్‌లో జన్మించింది. ఆమె తల్లి విద్యా రావు, ఒక ప్రముఖ శాస్త్రీయ గాయని, తండ్రి ఎహ్సాన్ హైదరి. అదితి రాజకీయంగా ప్రముఖమైన కుటుంబాల నుండి వచ్చింది.



## మళ్లీ ప్రభాస్‌తో నట్టించనున్న దిశాపటాని

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు డార్లింగ్. ఇదిలా ఉంటే.. డార్లింగ్ సరసన మరోసారి ఛాన్స్ కొట్టేసింది బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ. ఇప్పటికే ప్రభాస్ తో కలిసి ఓ సినిమాలో నటించి మెప్పించింది దిశా పటానీ. కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈఅమ్మడుకు.. ఇప్పుడు ప్రభాస్ సరసన వరుస ఆఫర్స్ వస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా దిశా పేరు మారుమోగుతుంది. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన దిశా పటానీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని హైలెట్ అయ్యింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ సరసన లోఫర్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఆమె బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. చాలా కాలం తర్వాత ఇటీవల నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి చిత్రంలో ప్రభాస్ జోడిగా కనిపించింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో మరోసారి పాపులర్ అయ్యింది. ఇక ఇప్పుడు మరోసారి ప్రభాస్ సరసన కనిపించనుందట. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో డార్లింగ్ నటిస్తున్న సినిమాలో ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మరో హీరోయిన్ దిశా పటానీ కనిపించనుందని అంటున్నారు.




## శ్రీలీలకు నిరాశను కలిగించిన రాబిన్‌హుడ్



తెలుగులో వరుస హిట్లతో అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ గా దూసుకుపోయింది ఈ ముద్దుగుమ్మ. ధమాకా సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారి పోయింది. ఈ సినిమాలో తన ఎనర్జిటిక్ డ్యాన్సులతో అదరగొట్టింది. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు ఖాతాలో అదే స్థాయిలో హిట్టు రావడం లేదు. కొన్నాళ్లుగా ఆమె చేస్తున్న ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతూనే ఉన్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్?ట్రార్డినరీ మ్యాన్ ఇలా శ్రీలీల నటించిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరుస్తున్నాయి. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడింది. కానీ ఈ సినిమా శ్రీలీలకు అంతగా క్రేజ్ రాలేదు. ఇక గుంటూరు కారం సినిమా తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న శ్రీలీల.. ఇప్పుడు రాబిన్ హుడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా ఇటీవలే థియేటర్లలో రిలీజ్ రాగా.. మిశ్రమ స్పందన వచ్చింది. ఈ సినిమాతో శ్రీలీలకు మరోసారి నిరాశే ఎదురయ్యింది. నిజానికి ఈ మూవీలో ముందుగా రష్మిక చేయాల్సింది. కానీ డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఖాతాలో మరో ఫ్లాపు వచ్చి చేరింది.

## శోభితకు బంపరాఫర్

**- తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం**



అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం.

## ధనుష్ డైరెక్టర్‌లో రామ్‌చరణ్..?





దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ధనుష్. నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ హీరోకు విపరీతమైన ఫ్యాన్ పాలోయింగ్ ఉంది. అలాగే హిందీలోనూ పలు సినిమాలతో అలరించాడు ధనుష్. తుళ్లువతో ఇలామై సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసిన ధనుష్.. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాలతో అడియన్స్ ముందుకు వచ్చాడు. హీరోగానే కాకుండా కంటెంట్ ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు తమిళంలో వరుస సినిమాల్లో నటించిన ధనుష్.. ఇటీవలే సార్ సినిమాతో నేరుగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా సినిమాతో దర్శకుడిగా మరో సక్సెస్ అందుకున్నాడు. తాజాగా మరో సినిమాను రూపొందించేందుకు సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తుంది. జాబిలమ్మా నీకు అంత కోపమా సినిమా తర్వాత ధనుష్, అజిత్ హీరోగా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే దీని గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ధనుష్ కొత్త సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. ధనుష్ తెరకెక్కించే కొత్త సినిమాలో హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నట్లు టాక్. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు రామ్ చరణ్. ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన చరణ్..

Printed, Published & Owned by Dharmagadda Swapna ,
TELANGANA STATE. CHIEF EDITOR : D.VENKATESH PH: 9490817191 , T/TG/2024/1836 . EMAIL: aksharagelupunews@gmail.com Web: aksharagelupu.com